గ్రామ దేవతల పండుగతో ప్రజల్లో ఐక్యత

- మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



దొడగుంటపల్లిలో బీరప్ప పూజలో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

పెద్దమందడి, మే 11: గ్రామ దేవతల పండుగలు ప్రజలను ఐక్య, దైవ చింతన వైపు మళ్లిస్తాయని మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజ న్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని దొడ గుంటపల్లిలో బీరప్ప ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు మాజీ మంత్రి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికి సన్మానించారు.. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో పండుగలు సోదర భావంతో నిర్వహిం చడం ద్వారా ప్రజల్లో భక్తిప్రపత్తులు, ఐక్యమత్యం పెంచుతాయన్నారు. ఈ సందర్భంగా మహి ళు బోనాలతో ప్రదక్షిణలు చేసి భక్తితో బీరప్ప స్వామికి నైవేద్యాన్ని సమర్పిం చారు. కార్య క్రమంలో కుర్వ సంఘం అధ్యక్షుడు బీరప్ప, ప్రధాన కార్యదర్శి రమేశ్, ఉపాధ్య క్షులు ఆంజ నేయులు, బీరయ్య, లక్ష్మయ్య, శ్రీశైలం, వెంకటేశ్, సంతోష్, శ్రీనివాసులు, కృష్ణయ్య, నాయకులు అశోక్, శ్రీనివా స్‌రెడ్డి, రాము, చిన్నా రెడ్డి, చెన్నయ్య, పానుగంటి సురేశ్, మల్లయ్య, వెంకటేశ్వ ర్‌రెడ్డి ఉన్నారు.

పవిత్ర హజ్ యాత్ర పూర్వ జన్మ సుకృతం

వనపర్తి టౌన్, మే 11: పవిత్ర హజ్ యాత్ర పూర్వజన్మ సుకృతమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజ న్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని 11వ వార్డుకు చెందిన మక్బూల్ అతని భార్య, 3వ వార్డుకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సయ్యద్ అక్తర్ కుమారుడు సయ్యద్ అబ్రార్ హజ్ యాత్రకు వెళ్తున్న సందర్భంగా మాజీ మంత్రి వారి ఇంటికెళ్లి వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. దేశం సుభిక్షంగా ఉండాలని ప్రార్థనలు చేయాలని ఆయన ఆకాం క్షించారు. మాజీమంత్రి వెంట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, నందిమల్ల అశోక్, ఇమ్రాన్ అలీ, జోహెబ్ హుస్సేన్, అరిఫ్ పాషా, అలీమ్ , నసీమ్ ఖాన్, వాహిద్, ఖలీల్, ఖాదర్‌పాషా, సయ్యద్, జమిల్, రాము, సుబ్బు, సునీ ల్, ముద్దాసార్, సయ్యద్, అజీజ్‌ఖాన్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ శిబిరాన్ని పరిశీలించిన డీవైఎస్‌వో

మల్దకల్‌లో సమ్మర్ క్యాంప్‌ను పరిశీలిస్తున్న డీవైఎస్‌వో జితేందర్

మల్దకల్, మే 11 : మండల కేంద్రంలో క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న వేసవి ఫుట్‌బాల్ శిక్షణ శిబిరాన్ని ఆదివారం డీవైఎస్‌వో జితేందర్, జిల్లా ఫుట్‌బాల్ అసోయేన్ సెక్రటరి విజయ్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా జితేందర్ మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల్లోని నైపుణ్యం, ప్రతిభను వెలికితీసేందుకే శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నారన్నారు. క్రీడలు ఆడడంతో శారీరక దృఢత్వం, మానసికో ల్లాసంతో పాటు క్రమ శిక్షణ వస్తుందన్నారు. అలాగే వీటి వల్ల విద్యా భ్యాసంలో కూడా చురుకుగా ఉంటారన్నారు. శిబిరాన్ని ప్రతి విద్యార్థి విని యోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో పీఈటీలు తిరుమలేశ్, లక్ష్మణ, కోచ్ మహేశ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

అయిజ, మే 11: తైక్వాండో సమ్మర్ క్యాంప్‌ను ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని డీవైఎస్‌వో జితేందర్ తల్లిదండ్రులకు సూచించారు. ఆదివారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వ హిస్తున్న తైక్వాండో సమ్మర్ క్యాంప్‌ను డీవైఎస్‌వో సందర్శించి తైక్వాండో శిక్షణ ఇస్తున్న తీరును శిక్షకులను అడిగి తెలుసుకున్నారు. ఈ శిక్షణ శిబిరాలను క్రీడాకారులు, విద్యార్థులు వినియో గించుకోవాలని కోరారు. కార్య క్రమంలో పీడీలు రఘు, విజయ్, తైక్వాండో శిక్షకులు సుధీర్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రారంభానికే పరిమితమైన ఆరోగ్య ఉపకేంద్రం

- పేరు కూడా తప్పుగా రాయడంతో గందరగోళం

కంబాళాపురంలోని నిరుపయోగంగా ఆరోగ్య ఉప కేంద్రం

పెబ్బేరు, మే 11 : ఫొటోలో కనిపిస్తున్న భవనం శ్రీరంగా పురం మండలం కంబాళా పురం గ్రామంలోనిది. వాస్తవానికి ఇది ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం కాగా, బోర్డులో మాత్రం ప్రాథమిక ఆరోగ్య కేం ద్రంగా తప్పుగా రాశారు. దీనిని గత ఫిబ్రవరి 13న వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రారంభిం చారు. కానీ ఇప్పటి వరకు ఈ భవనానికి తాళం తీయలేదు. భవనం లోపల మౌలిక వసతులను ఏర్పాటు చేయకపోవడం, పనులు అసంపూర్తిగా ఉండటం చేత దీంట్లో ఆరోగ్య ఉప కేంద్రాన్ని నిర్వ హిం చడం సాధ్యం కావడం లేదు. దీంతో వైద్య సిబ్బంది గ్రామ మహిళా సమైఖ్య భవనంలోని ఓ గదిలో విధులు నిర్వర్తిస్తున్నారు. అరకొర వస తులతో ఉన్న ఆ గదిలోనే రోగులకు వైద్య సేవలందిస్తున్నారు. ఈ ఉప కేంద్రానికి ప్రభుత్వం ఓ పల్లె డాక్టర్‌ను కూడా నియ మించింది. లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనం నిరుపయోగంగా ఉండటమే గాకుండా..అవగాహనా రాహిత్యంతో అధికారులు దీని పేరును కూడా సరిగా రాయించక పోవడం వల్ల ప్రజలు గందర గోళానికి గురవుతున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LONG TERM COACHING
★ BiPC-NEET & MPC-IIT Long Term Coaching Start on June, 1st , SRI CHAITANYA JR. COLLEGE, Hyd. Contact. K. ASHOK REDDY, A.O., Cell:9441884705
NT-MBNR

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మెట్ల బావులపై పట్టింపేదీ ?

- అభివృద్ధి ఉట్టి మాటేనా
- ఫలితాలు ఇవ్వని ఆందోళ నలు
- కనుమరగువుతున్న నాటి జ్ఞాపకాలు

అబ్బు రపరిచే నిర్మాణ నైపుణ్యం..ఏడాది పాటు నిండుకుండలా ఉండే స్వభావం..ప్రజల అవసరాలకు.. పంటల సాగుకు నీరందించి జీవనదుల సరసన చేరాయి...నాటి చరిత్రకు ప్రత్యక్ష సాక్ష్యాలు.. నాటి కళానైపుణ్యానికి ప్రతీకలుగా మెట్లబావులు... ఇంతటి ప్రాముఖ్యత ఉన్న మెట్ల బావులు నేడు కళా విహీనంగా మారి శిథిలావస్థకు చేరుకున్నాయి.. మరి కొన్ని కబ్జాదారుల చేతుల్లో చిక్కుకొని విలవిలలాడుతున్నాయి.. పాలకులు..అధికారులు మాత్రం బావు లు అభివృద్ధి చేస్తే మనకేమి వస్తుందన్నట్లుగా పట్టించుకోవడం మానేశారు..

-గద్వాలటౌన్, మే 11

పూర్తిగా పూడ్చివేసిన కొత్తబావి

కృష్ణరోడ్డు మార్గాన శిథిలావస్థలో ఉన్న మెట్ల బావి

తెలంగా ణలోని సంస్థానాల్లో అతిపెద్ద సంస్థానం గద్వాల సంస్థానం. సంస్థానాదీశుల కాలంలో ప్రజల అవసరాల కోసం..పంటల సాగు కోసం..ఆహ్లాదం కోసం ఎన్నో మెట్ల బావులను నిర్మిం చారు. మెట్ల బావుల లోపలి భాగంలో ఆలయాలు నిర్మిం చారు. ప్రజలు సేద తీరేం దుకు మండపాలు నిర్మించారు. ఎంతో విశిష్ట గల బావులు కొన్ని సజీవంగా ఉండి నాటి కార్మికుల ప్రతిభను నేటి తరానికి సవాళ్లు విసురుతున్నాయి. అబ్బురపరచే మెట్లు, రాతి స్తంభాల ఏర్పాటు, శిల్పకళ, ఐదు వరసల్లో నిర్మాణం, నిరంతరం బావులో నీటి ఊట ఉండేలా తవ్వకాలు ఇలా ఎన్నో ప్రత్యేకతలు ఉన్న మెట్ల బావులు నేడు స్వార్థపరుల చేతిలో పడి కనుమరుగవుతున్నాయి.

ప్రధాన బావులు కనుమరుగు..

జిల్లా కేంద్రంలో పది మెట్ల బావులు ఉన్నాయి. వాటిలో లింగంబావి, చొక్కంబావి, చేపల బావి ప్రధానమైనవి. వాటితో పాటు బుర్దాపేటలో అతిపెద్ద జీవంజి మెట్లబావి, కృష్ణరోడ్డు మార్గాన మరో మెట్లబావి, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఎదుట ఉన్న మెట్లబావి వీటితో పాటు మరి కొన్ని బావులు కూడా ఉన్నాయి. కాగా లింగంబావి, చొక్కం బావులను అభివృద్ధి పర్చి వాడుకలోకి తెచ్చారు. బుర్దాపేటలో ఉన్న అతిపెద్ద జీవంజి మెట్లబావిని పూర్తిగా పూడ్చివేసి పార్కును నిర్మించారు. అలాగే బాలుర ఉన్నతపాఠశాల వద్ద కొత్తబావిని ఈ మధ్యనే పూడ్చివేశారు. చేపలబావి, కృష్ణ రోడ్డుమార్గాన ఉన్న దొరబాయి అని పిలవబడే మరో మెట్ల బావి శిథిలావస్థకు చేరుకున్నది.

కొత్తబావి పునరుద్ధరణ జరిగేనా..

ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఎదుట రాజుల కాలంలో నిర్మించిన కొత్తబావిని మున్సిపల్ మాజీ చైర్మన్ వేణుగోపాల్ బావి పూర్తిగా పూడిపో యిందని తద్వారా దుర్వాసన రావడంతో పాటు విషసర్పాలు వస్తున్నాయన్న నెపంతో బావిని పూడ్చివేశాడు. ఈ విషయం తెలుసుకున్న రాజకీయ పార్టీలు, పురాతన కట్టడాల పరిరక్షణ సమితి, సీనియర్ సిటిజన్ ఫోరం, రాజవంశీయులు ఇలా ఎవరికి వారు బావిని పరి శీం చారు. బావిని ఉద్దేశపూర్వకంగానే పూడ్చివేసి కబ్జా చేశారని ఆరోపిం చారు. వెంటనే పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. దీంతో వేణుగోపాల్ ముందుకు వచ్చి బావిని అభివృద్ధి చేసి వాడుకలోకి తీసు కొస్తామంటే సహకరిస్తానని విలేకర్ల సమా వేశంలో వెల్లడించారు. ఆయన వెల్లడించి దాదాపు నెల రోజులైనా బావి పునరుద్ధరణ పై ఇప్పటి వరకు ఎవరు ముందుకు రాలేదు. మున్సిపల్ అధికారులు కాని, రాజవం శీయులు కాని, పురాతన కట్టడాల పరిరక్షణ సమితి, సంఘాల నేతలు నేటి వరకు బావి వంక కన్నెత్తి చూసిన పాపన పోలేదు. కబ్జా ఆరోప ణలు ఎదుర్కొంటున్న వ్యక్తి సహకరిస్తానని చెప్పినా పురాతన కట్టడాల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని, అదే మాద్యేయమని చెప్పిన పెద్ద మనుషులు ఎక్కడ ఉన్నారని ప్రజలు బాహాటంగానే చర్చిం చుకుంటున్నారు. కేవలం వారి గుర్తింపు కోసమే తప్పా చేసేది ఏమి లేదని ఆయా రాజకీయ పార్టీల నాయకులు, సంఘాల నాయకులపై ప్రజల నుంచి విమర్శలు వెల్లు త్తెతున్నాయి.

అధికారులు పట్టించుకుంటారా...

పురాతన కట్టడాల పరిరక్షణ, నాటి వారసత్వ సంపదను కాపా డుతామని, అభివృద్ధి చేస్తామని జిల్లా స్థాయి అధికారులు చెప్పారు. ఈ మేరకు పురాతన కట్టడాలను, బావులను పరిశీలించారు. కాని నేటి వరకు కార్య చరణ మాత్రం చేపట్టలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నాటి చరిత్ర సాక్ష్యాలను, కళలను, కళాకం డాలను, బావులను పరిరక్షించాల్సిన బాధ్యత అధికారులు, పాలకులపై ఎంతైనా ఉంది. లేకపోతే గద్వాల సంస్థానం ఒకటి ఉండేదని చెప్పుకోవడం తప్పా, సాక్ష్యాలు చూపించలేమని చరిత్రకారులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శిథిలావస్థలో ఉన్న కట్ట డాలను కాపాడి బావితరాలకు అందిం చాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరు తున్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

పెబ్బేరు, మే 11: శ్రీరంగా పురం మండలంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై రామకృష్ణ ఆదివారం తెలిపారు. నాగరాల గ్రామ శివారులోని తెల్లవాగు వద్ద అనుమతి లేకుండా ఇసుకను తోడేస్తుండగా రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొన్నామని చెప్పారు. ట్రాక్టర్ల యజమానులైన బుసిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన రంగస్వామి, నాగరాల రెండో సెంటర్‌కు చెందిన బలరాంలపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

జములమ్మ ఆలయంలో చోరీ

వడ్డేపల్లి, మే 11: మండలంలోని కొంకలలో జములమ్మ ఆలయంలో చోరీ జరిగింది. అమ్మవారి నగలు, కిరీటం, వెండి పాదాలను దొంగలిం చాలని గ్రామస్తులు తెలిపారు. భద్రత లేని ఆలయాల్లో విలు వైన వస్తు వులు ఉంచొద్దని పలుసార్లు సూచనలు చేశామని ఏఎస్సై బాషా తెలిపారు. మండలంలోని అన్ని ఆలయాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించి తీసు కోవాల్సిన జాగ్రత్తలపై చర్చిస్తామన్నారు.

అమ్మవారికి ఆభరణం బహూకరణ

ఆలయ సిబ్బందికి ఆభరణం బహూకరిస్తున్న దాతలు

అలంపూర్, మే 11: కర్నూలు చెందిన శివచరణ బ్రహ్మచారి గ్రూప్ శ్రీనివాస్ దంపతులు , కృష్ణ మోహన్ దంపతులు జోగుళాంబ అమ్మవారికి రూ. 11లక్షల విలువైన 118గ్రా ములు బంగారు ఆభరణం బహూకరిం చారు. అలాగే అన్నదానం స్వీకరించేం దుకు వీలుగా రూ.50వేలు విలువజేసే 25 స్టీల్ టేబుళ్లు విరాళంగా అంద జేశారని ఈవో పురేందర్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో బీఆ ర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ సుదర్శన్ గౌడ్, ఆలయ మాజీ చైర్మన్ నారాయ ణరెడ్డి, సురవరం విక్ర మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎప్‌సెట్ ఫలితాల్లో గురుకుల విద్యార్థినుల ప్రతిభ

ప్రతిభ కనబర్చిన స్వాతి, ఐశ్వర్య

గట్టు, మే 11 : ఎప్‌సెట్ ఫలితాల్లో గట్టు సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళా శాల విద్యార్థినులు ప్రతిభ కనబర్చారు. మండల కేంద్రానికి చెందిన బైని స్వాతి 369వ ర్యాంక్‌ను సాధిం చా, ఐశ్వర్య 981వ ర్యాంక్, మణికుమారి 1106వ ర్యాంక్ సాధించి ప్రతిభ కనబర్చారు. అదేవిధంగా 10మంది విద్యార్థులు పది లోపు ర్యాంక్‌లు సాధిం చారు. కాగా విద్యార్థినుల ప్రతిభ పైప్రిన్సిపాల్ శోభారాణి హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులను అభినందిం చారు.

గర్భిణికి రక్తదానం

రక్తదానం చేస్తున్న యువశక్తి ఫౌండేషన్ సభ్యుడు రాకేశ్

గోపాలపేట, మే 11 : మాతృ దినోత్సవం రోజు దవాఖానకు ప్రసవానికి వచ్చిన గర్భిణికి యువ శక్తి ఫౌండేషన్ వారు రక్త దానం చేశారు. వివరాల్లోకి వెళితే.. మండలంలోని బుద్ధారం గ్రామానికి చెందిన సంధ్య ఆదివారం ప్రసవం కోసం వనపర్తి ప్రభుత్వ దవాఖానలో అడ్మిట్ అవ్వగా, ఆమెకు రక్తం తక్కువగా ఉందని వైద్యులు నిర్ధారిం చారు. దీనితో ఆమె కుటుంబ సబ్యులు ఏబీ పాజిటివ్ రక్తం కోసం యువ శక్తి ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నవీన్‌కు ఫోన్ ద్వారా సమా చారం అందిం చారు. దీంతో యువ శక్తి ఫౌండేషన్ సభ్యులు రాకేశ్ ఆమెకు రక్తదానం చేశారు. కార్యక్రమంలో యువ శక్తి ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నవీన్ , సభ్యులు పవన్, రాకేశ్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో దోపిడీని అరికట్టాలి

మాట్లాడుతున్న సీపీఐ నాయకులు కాకం బాలస్వామి

పాన్‌గల్, మే11: ధాన్యం కొను గోలు కేంద్రాల్లో దోపిడీని అరికట్టాలని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, మాజీ ఉపసర్పంచ్ కాకం బాలస్వామి డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని తెల్లర్లా ళుల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి అనంతరం విలేకరులతో మాట్లా డారు. మండలంలోని వివిధ గ్రామాల్లో సింగిల్‌విండో, ఐకేపీల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు చేస్తున్నారని, ప్రతి బస్తాకు 40కిలోల చొప్పున ధాన్యాన్ని తూకం వేస్తారని తెలిపారు. ఖాళీ సంచి అరకిలో బరువు ఉంటుందని, ఖాళీ సంచి తూకం పేరుతో కిలో తరుగు తీస్తున్నారని, ఈలెక్కన క్వింటాకు 1,250 గ్రాములు రైతులు నష్ట పోతున్నారని తెలిపారు. అది చాలదని ఇప్పుడు మళ్లీ అదనంగా 40కిలోల బస్తాకు మరో కిలో వడ్లను తరుగు తీసేం దుకు నిర్వాహకులు సిద్ధమ య్యారని తెలిపారు. రైతులు ప్రశ్నిస్తే శ్రీరంగాపూర్ మండలం నాగరాల వద్ద గల మిల్లుకు లారీలను పంపితే అక్కడ మిల్లర్లు తాలు పేరుతో కిలో వడ్లు తీస్తున్నారని కారణం చెబుతున్నారని తెలిపారు. సంబం ధిత అధికారులు చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. ప్రతి 40కిలోల బస్తాకు రైతులు హమాలీ చార్జీ రూ.20 చెల్లిస్తున్నారని, ఈచార్జీలను ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఐ నాయకులు సహదేవుడు, హన్మంతు, శంకరయ్య, బొజ్జయ్య, చిన్నయ్య పాల్గొన్నారు.

బీసీ చైతన్య సదస్సును విజయవంతం చేయాలి

- బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చెన్న రాములు

కులసంఘాలతో మాట్లాడుతున్న బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చెన్న రాములు

మదనా పురం, మే 11: ఈ నెల 22న కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో చేపట్టబోయే బీసీ చైతన్య సదస్సును విజయవంతం చేయాలని బీసీ ఫెడ రేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చెన్నరాములు అన్నారు. ఆదివారం మదనాపురం మండలంలోని కొన్నూరు గ్రామంలో బీసీఎఫ్ నాయకులతో కలిసి పర్యటించారు. గ్రామంలోని కుల సంఘాల పెద్దలను కలిసి కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వహించబోయే బీసీ చైతన్య సదస్సు గురించి వివరించి, ఈ చైతన్య సదస్సుకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ప్రజలందరు అధికసంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో బీసీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామన్‌గౌడ్, బీసీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కావలి అశోక్ కుమార్, ఆర్ఎంఎఫ్ జిల్లా అధ్య క్షులు ఖదీర్ పాషా, బీసీఎ స్ఫు వనపర్తి జిల్లా అధ్యక్షుడు నాయిని రాము, బీసీఎఫ్ మదనాపురం మండల అధ్యక్షుడు కృష్ణయ్య, బాల కొండన్న, నాయకులు విష్ణు పాల్గొన్నారు.

అందరూ చదువుకోవాల్సిందే..

విద్యా చైతన్య కార్యక్రమంలో పాల్గొన వాల్మీకులు

గట్టు, మే 11 : అందరూ చదుకోవాల్సిం దేనని వాల్మీకి ఉద్యోగ సంఘ నాయకులు స్పష్టం చేశారు. మండలంలోని ఎల్లం దొడ్డిలో జిల్లా వాల్మీకి ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో జిల్లా వాల్మీకి విద్యా చైతన్య కార్యక్రమాన్ని శనివారం రాత్రి నిర్వహిం చారు. ఈ సందర్భంగా నాయకులు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలంటే విద్య ఒక్కటే మార్గమన్నారు. ప్రతి వాల్మీకి తమ పిల్లలను బాగా చదివించి ప్రయోజకులను చేయాలని కోరారు. కార్యక్రమంలో మోటివేషనల్ స్పీకర్ మేడికొండ ఈశ్వర్, వాల్మీకి ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజ నేయులు, నాయకులు అశోక్, తిమ్మప్ప, భాస్కర్, మాజీ సర్పంచ్ గోవిందు, స్థానిక వాల్మీకులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం మండల కార్యదర్శి బాల్యానాయక్

పాన్‌గల్, మే11: ఈనెల 20వ తేదీన జరుగనున్న దేశవ్యాప్త కార్మికుల సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బాల్యానాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మే 20వ తేదీన దేశవ్యాప్తంగా నాలుగు లేబర్ కోడ్‌లను కేంద్రం ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మికుల సార్వత్రిక సమ్మెను చేపడుతుందని తెలిపారు. సమావేశంలో నాయకులు సూర్యవంశం రాము పాల్గొన్నారు.

షాపులు ప్రారంభించారు సరే.. తెరుచుకొనేదెప్పుడు?

పెబ్బేరులో నిరుపయోగంగా షాపింగు కాంప్లెక్స్

పెబ్బేరు, మే 11 : పెబ్బేరు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ప్రధాన రహదారిపై మున్సిపాలిటీ వారు నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ నిరుప యోగంగా పడి ఉంది. రూ. 60లక్షల ఎస్‌డీఎఫ్, సాధారణ నిధులతో నిర్మిం చిన ఈ దుకాణ సముదా యాన్ని గత జనవరి 18వ తేదీన వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రారంభించారు. ఇప్పటికీ మూడునెలలు కావొస్తున్నప్పటికీ ఆ దుకాణాలు మూసుకొనే ఉన్నాయి. ఈ కాంప్లెక్స్‌లోని ఆరు షాపులను అద్దెకు ఇవ్వాల్సి ఉండగా ఇప్పటి వరకు ఆ దిశలో మున్సిపాలిటీ చర్యలు చేపట్టలేదు. దీంతో మున్సిపాలిటీ ఆదాయం కోల్పోతోందని పట్టణ ప్రజలు వాపో తున్నారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ అశోక్‌ను ప్రశ్నించగా ఇంజినీరింగు అధికారులు ఇక్కడి స్థలం విలువను పరిగ ణలోకి తీసుకొని షాపుల అద్దెను అంచనా వేసి, గజిట్ తయారు చేసి కలెక్టర్ కార్యాల యానికి పంపాల్సి ఉందన్నారు. కలెక్టర్ దానిని ఆమోదిం చాక బహిరంగ వేలం ద్వారా షాపుల అద్దెలను ఖరారు చేస్తామని చెప్పారు. ప్రక్రియ త్వరలో పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుం టున్నట్లు తెలిపారు.

పరమాత్ముడే పాద సేవ చేసుకునే గొప్పతనం అమ్మది

- ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి టౌన్, మే 11: సాక్షాత్తు పరమా త్ముడే పాద సేవ చేసుకునే గొప్పతనం అమ్మదని అలాంటి అమ్మను గౌరవించుకొని పూజించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మాతృదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన మాతృమూరులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతిఒక్కరూ తల్లిదండ్రులను గౌరవించి వారి ఆఖరి రోజుల్లో అండగా ఉండాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పిల్లలకు చిన్ననాటి నుంచి తల్లిదండ్రులపై భక్తి శ్రద్ధలతో, వినయ విధేయలతో ఉండేలా చూడాలన్నారు.

జర్నలిస్టుల సమస్యలు త్వరలోనే పరిష్కారం

- టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధుగౌడ్

వనపర్తి టౌన్, మే 11 : రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలకు త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపిస్తూ ఎంతో కాలం నుంచి ఎదురు చూస్తున్నా నూతన అక్రిడేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు, గృహ నిర్మాణం వంటి పథకాలలో అవకాశం కల్పించేలా కృషి చేస్తామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (ఐజేయూ) రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధుగౌడ్ అన్నారు. ఇటీవల ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణతో కూడిన బృందం మంత్రి పొంగులేటి శ్రీనివా స్‌రెడ్డితో జర్నలిస్టుల సమస్యలపై చర్చిం చాలని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించినట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 38మంది జర్నలిస్టు కుటుంబాలకు ఏకమొత్తంలో ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందిండచమే కాకుండా ప్రతి నెలా రూ.3వేల పెన్షన్ సౌకర్యాన్ని ఐదేండ్ల పాటు చెల్లించేం దుకు నిర్ణయం తీసు కోవడం గర్వించదగ్గ విషయమన్నారు. అంతే కాక జర్నలిస్టు పిల్లలకు పాఠశాలలో చదువుల నిమిత్తం ప్రతి నెలా రూ.1000 చొప్పున గరిష్ఠంగా ఇద్దరి పిల్లలకు ట్యూషన్ ఫీజు కింద ఆర్థిక సాయం చేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలోని నాగర్‌క ర్నూల్, వనపర్తి, నారాయణపేట జిల్లాలో మొదటి విడుతలతో ఉచిత శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆ తర్వాత రెండో విడుతలో మహబూబ్‌నగర్, గద్వాల జిల్లాలో శిక్షణ శిబిరాలను జర్నలిస్టులకు ఏర్పాటు చేస్తారని ఈ అవకా శాన్ని ఉమ్మడి జిల్లాలోని జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా టీయూడ బ్ల్యూజే యూనియన్‌లో సభ్య త్వాలు ఊహిం చని విధంగా జరిగాయని తొందరలోనే జిల్లాస్థాయి యూనియన్ కమిటీలను ఏర్పాటు చేసేందుకు సన్నా హాలు చేస్తున్నట్లు మధుగౌడ్ చెప్పారు.

మంచినీటి సమస్యను పరిష్కరించాలి

- బీఆర్ఎస్వీ నేత రియాజ్ అలీ

అమరచింత, మే 11 : ఆత్మకూర్ పట్టణంలోని పలు వార్డుల్లో వారం రోజులుగా మంచినీటి సర ఫా లో ఇబ్బం దులు ఏర్పడ్డాయని మున్సిపల్ అధికారులు స్పందించి సమస